కష్టమర్ల నుండి ముందస్తు బుకింగ్..
నగరంలో డ్రగ్స్ మాఫియాను అరికట్టేందుకు ఇప్పటికే మూడు కమీషనరేట్ల పరిధిలోని పోలీసులు ఇప్పటికే కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. దీంతో పోలీసులు సైతం న్యూఇయర్ వేడుకలకు డ్రగ్స్ సరఫరాను అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశ్యంతో పలువిధాలుగా డ్రగ్స్ పంపిణీపై నిఘాను పెంచారు. దీంతో పోలీసులకు చిక్కకుండా డ్రగ్స్ సరఫరా దారులు, డీలర్లు, జాగ్రత్త పడుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఒక పకడ్బందీగా డ్రగ్స్‌ను తమ కష్టమర్లకు అందించాలనే లక్ష్యంతో పాటు వారి వల్ల ఎలాంటి ప్రమాదం లేదని తెలుసుకున్న వారికి మాత్రమే ఈఏడాది న్యూఇయర్ వేడుకలకు డ్రగ్స్ సరఫరా చేయాలని సరఫరాదారులు నిర్ణయించినట్లు సమాచారం. ఈక్రమంలోనే తమ కష్టమర్ల నుండి అడ్వాన్స్‌లు సైతం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక వారికి డ్రగ్స్ సరఫరా చేయడమే లక్ష్యంగా తీవ్ర కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది.

హైదరాబాద్ వార్త

మళ్లీ డ్రగ్స్ కలకలం

న్యూఇయర్ వేడుకలే టార్గెట్
రెచ్చిపోతున్న డ్రగ్స్ ముఠాలు, పెద్దఎత్తున దిగుమతి
యువత ఆకట్టుకునేందుకు కొత్తమార్గాల అన్వేషణ
వేడుకల నిర్వహకులతో చీకటి ఒప్పందాలు
ముఠాలపై దృష్టి సారించిన పోలీస్, ఎక్సైజ్ శాఖలు

హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త: న్యూఇయర్ అంటేనే యువతలో అదొక జోష్. ఇక నగరం విషయాని కొస్తే ఈజోష్‌ను ఊహించలేము కూడా. ఫ్రెండ్స్‌తో పాటు ఫ్యామిలీ కలిసి ఎంజాయ్ చేసే అవకాశాలు ఇక్కడ ఎక్కువే. అంతే కాదు ఉన్నత కుటుంబాల నుండి ఐటీ ఉద్యోగులు, బీటెక్,డిగ్రీ స్టూడెంట్స్ తమ స్నేహితులతో కలిసి డిసెంబర్ 31ఆకాశమే హద్దుగా ఎంజాయ్ చేయాలని అనుకుంటారు. అయితే వీరిలో మద్యం సేవిస్తూ డీజే సౌండ్స్‌కు స్టెప్పులేసే వారు కొందరైతే.. మరికొందరు మత్తు జోష్‌కు నిషాను కూడా కోరుకుంటారు. దీంతో డ్రగ్స్ కొకైన్, గంజాయిని స్వీక రించేందుకు వారు ఆసక్తి చూపుతున్నారు. ఇందుకోసం డ్రగ్స్, కొకైన్‌ల కోసం మార్గాలను అన్వేషిస్తున్నారు. పాత కస్టమర్ల ద్వారా డీలర్లను ఆశయిస్తున్నారు. మరోవైపు ఆన్‌లైన్ మార్గం ద్వారా డ్రగ్స్‌ను దిగుమతి చేసుకుంటున్నట్లు సమాచారం.

గుట్టు చప్పుడు కాకుండా.. గత అనుభవాలను పరిశీలిస్తే.. న్యూఇయర్ వేడుకలకు దేశవిదేశాల నుండి ఎంతో ఖరీదైన డ్రగ్స్‌ను కిలోల కొద్దీ దిగుమతి చేసుకొని కస్టమర్లకు సరఫరా చేస్తూ అనేక మంది పట్టుబడ్డారు. అయినప్పటికీ అప్పటి నుండి నేటి వరకు కూడా వినియోగం ఏమాత్రం తగ్గలేద నుకోవచ్చు. ప్రధానంగా నైజీరియన్లు, ఆఫ్రికన్ దేశస్తులు నగరాన్ని టార్గెట్ చేసుకొని ఇక్కడి యువతకు అలవాటు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈక్రమంలోనే సినీ ఇండస్ట్రీ సైతం డ్రగ్స్‌కు బానిసైన విషయాన్ని కూడా పోలీసులు అనేకసార్లు అధికారికంగా ధృవీకరించారు. అటుసామాన్యులు సైతం వీటికి అలవాటు పడుతున్నారు. ఇది సాధారణ రోజుల్లో జరిగే విషయం అయిన్పటికీ, న్యూఇయర్ వేడుకలే లక్ష్యంగా సాగే డ్రగ్స్ సరఫరాను ఎవరూ ఊహించలేరు. ప్రధానంగా నగరంలో పబ్‌కల్చర్‌కు ఎక్కువగా అలవాటు పడ్డ యువతీ యువకులే కాకుండా అనేకమంది స్టూడెంట్స్ కూడా డ్రగ్స్‌కు బానిసైనట్లు తెలుస్తోంది. ఇలాంటి వారికి నిత్యం డ్రగ్స్ సరఫరా చేసే డీలర్లు కూడా నగరంలో పెరిగిపోయారం టే పరిస్థితిని ఊహించుకోవచ్చు. తాజాగా న్యూఇయర్ వేడుకలకు డీలర్లు అదేపనిలో ఇందుకోసం నగరానికి పలు మార్గాల ద్వారా పోలీసులకు చిక్కకుండా గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది.

మా అబ్బాయి తప్పిపోయాడు

అమెరికా నుండి ఈమెయిల్ ద్వారా తల్లి ఫిర్యాదు

ఎల్.బి.నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: ఓ చిన్నారి తప్పిపోయాడని సరూర్‌నగర్ మహిళ పోలీస్‌స్టేషన్లో ఫిర్యా దు చేశారు. ఆ బాబు తల్లి అమెరికాలో నివాసముంటుంది. ఆమె ఈమెయిల్ ద్వారానే అమెరికా నుండి సరూర్‌నగర్ మహిళా పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేసింది. నాగోల్‌కు చెంది న సరెం శ్రీనివాస్, తరణం నాజ్‌లు 2015 సంవత్సరంలో న్యూజిలాండ్‌లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఒక అబ్బాయి పుట్టాడు. వివాహం అనంతరం ఇరువురు ఉద్యోగ రీత్యా అమెరికాకు వెళ్లారు. అమెరికాలో ఉంటూన్న సమ యంలోనే దంపతుల మధ్య తగాదాలు మొదలయ్యాయి. దీంతో తరణం నాజ్ అమెరికా కోర్టులో ఫిర్యాదు చేసింది. అక్కడి న్యాయస్థానం ఆ బాబు తల్లి దగ్గర ఆరు రోజులు, తండ్రి దగ్గర ఒకరోజు ఉండే విధంగా తీర్పునిచ్చింది. తల్లి దగ్గర ఆరు రోజుల ఉన్న అనంతరం ఒక రోజు కోసం తండ్రి శ్రీనివాస్ ఆబాబును తీసుకువెళ్లాడు. అదేరోజు బాబు ని అమెరికా నుండి తీసుకొని ఇండియాకు వచ్చాడు. దీంతో జరిగిన సంఘటన మొత్తం తరణం నాజ్ తల్లికి చెప్పడంతో తల్లి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాగా ఇది కిడ్నాప్ కేస్ కాదని 498 వేధింపుల కేసుగా నమోదు చేయడం జరిగిందని ఎస్‌హెచ్‌ఓ ఏడుకొండలు తెలిపారు.

అయిదేళ్ల చిన్నారిపై లైంగిక దాడి

సైదాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త: ముగ్గురు మైనర్ బాలురు అయిదేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన సంఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముంటున్న అయిదేళ్ల చిన్నారిపై సోమవారం స్థానికంగానే ఉండే ముగ్గురు మైనర్ బాలురు లైంగిక దాడికి పాల్పడ్డారు. ఇది గమనించిన స్థానికంగానే ఉండే మరో మహిళ బాధితురాలి తల్లికి విషయం చెప్పింది. దీంతో బిడ్డను ఆరా తీయగా విషయం తెలిసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

ఎఐటియుసి జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా నండూరి ఎన్నిక

సైఫాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరానికి చెందిన తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నండూరి కరుణకుమారి ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా ఎన్ని కైనారు. కేరళ రాష్ట్రంలో జరిగిన ఎఐటియుసి జాతీయ 42వ మహాసభల్లో ఆమె ఎన్నికైనారని ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నాడిక్కడ ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలపైన సంఘటితంగా పోరాటాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. జాతీయ స్థాయిలో తనను కౌన్సిల్ సభ్యురాలిగా ఎన్నుకున్న రాష్ట్ర కమిటి, జిల్లా కమిటీ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ పొదుపు చేసిన విఎం హోమ్‌కు సిల్వర్ మెడల్

మెడల్ అందజేస్తున్న మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: భవనాలు, విద్యాసంస్థల కేటగిరీలో సోలార్ గ్రిడ్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకొని విద్యుత్ పొదుపు చేసినందుకుగాను 2021-22 సంవత్సరం ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టీఎస్ రెడ్కో) విఎం హోం పాఠశాలకు సిల్వర్ మెడల్ లభించింది. సరూర్‌నగర్ లోని విఎం హోమ్ పాఠశాలకు వచ్చిన సిల్వర్ మెడల్‌ను మంగళవారం విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా విఎం హోమ్ పాఠశాల కార్యదర్శి అఖిలేష్‌రెడ్డి, సూపరింటెండెంట్ లక్ష్మీపార్వతిలకు అందజేశారు.

సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ పోటీలకు ఒయూ జట్టు ఎంపిక

ఎంపికైన కీడాకారులతో అధ్యాపకులు ప్రొ.సత్యనారాయణ

తార్నాక, డిసెంబర్ 20 ప్రభాతవార్త: సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ పోటీల్లో పాల్గొనే ఉస్మానియా యూనివర్సిటీ బాలికల జట్టును ఎంపిక చేసినట్లు ఒయూ ఐయూటీ కార్యదర్శి ప్రొ. వి.సత్యనారాయణ తెలిపారు. ఈ పోటీలు చెన్నైలోని అమెట్ యూనివర్సిటీలో ఈ నెల 21 వ తేది నుంచి 24వ తేది వరకు జరుగుతాయన ప్రొ. సత్యనారాయణ వెల్లడించారు. మొత్తం 12 మంది సభ్యులతో కూడిన ఈ జట్టు పోటీల్లో మెరుగైన ప్రతిభ చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పోటీలో పాల్గొనేందుకు ఎంపికైనా క్రీడాకారులను ఒయూ అధికారులు ఈ సందర్భంగా అభినందించారు.

అధికారులు పారదర్శకంగా పనిచేస్తే.. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది

సీబీఐ పూర్వ జాయింట్ డైరెక్టర్, సీనియర్ ఐపీఎస్ అధికారి వి.వి.లక్ష్మినారాయణ

చిక్కడపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త: అధికారులు పారదర్శకంగా పనిచేస్తే ప్రజలకు మంచి పరిపాలన అందిస్తే ఆ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, తద్వారా సుపరిపాలన అందించడం సాధ్యమవుతుందని సీబీఐ పూర్వ జాయింట్ డైరెక్టర్, సీనియర్ ఐపీఎస్ అధికారి వి.వి.లక్ష్మినారాయణ అన్నారు. జాతీయ సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని అశోక్‌నగర్‌లో ట్వెంటిఫస్ట్ సెంచరీ ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో జరిగిన కార్యక్రమంలో వి.వి.లక్ష్మినారాయణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నిర్వాహక సంస్థ అధినేత కృష్ణపదీప్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సివిల్స్ విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను మన సమస్యలుగా అధికారులు గుర్తించి పనిచేస్తే మెరుగైన సమాజం నిర్మంచవచ్చని అన్నారు. దేశం పట్ల అంకితభావం, సమాజం పట్ల సమస్యల సవాళ్ళను అధిగవమించే దృక్పదం అధికారుల్లో కలిగి ఉండాలని అన్నారు. సివిల్స్‌కు సన్నద్ధం అవుతున్న విద్యార్థినీ విద్యార్థులు సమాజ సేవ చేయాలనే దృక్పథం కలిగి ముందుకు రావాలని సూచించారు. సివిల్స్ అధికారులు ఏ రాష్ట్రంలో పనిచేస్తే ఆ రాష్ట్ర భాష, సంస్కృతి, సంప్రదాయాలు అలవర్చుకుంటే ప్రజలతో మమేకం కావచ్చన్నారు. ప్రభుత్వాధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటే సమస్యలు సత్వర పరిష్కారానికి దోహదపడినవారౌతారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అడిగి పలు ప్రశ్నలకు లక్ష్మినారాయణ సమాధానాలిచ్చారు.

విద్యార్థుల పాత్ర లేని ఏ పోరాటం విజయం సాధించలేదు

ప్రొఫెసర్ కొండానాగేశ్వర్‌రావు

సైఫాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త: విద్యార్థుల పాత్ర లేని ఏ పోరాటం విజయం సాధించలేదని ప్రొఫెసర్ కొండానాగేశ్వర్‌రావు చెప్పారు. విద్యార్థులకు అకాడమిక్ పరిజ్ఞానంతో పాటు సామాజిక బాధ్యత కలిగియుండాలని సామాజిక బాధ్యత, ప్రశ్నించే తత్వం లేని వారు నిర్జీవితో సమానమన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) నిజాం కళాశాల కమిటి ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ప్రాంగణంలో ప్రపంచ విప్లవాలు-విద్యార్థుల పాత్ర అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రపంచంలో మొదటి విప్లవం ఫ్రెంచ్ విప్లవం ప్రభావంతోనే స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే గొప్ప నినాదాలు వెలుగులోకి వచ్చాయని గుర్తు చేశారు. ఫ్రెంచ్ నుంచి రష్యా, చైనా, క్యూబా లాంటి దేశాల్లో వచ్చిన విప్లవాల్లో విద్యార్థుల పాత్ర గణనీయమైనదని ఆ పోరాటాల స్ఫూర్తితో నిర్మితమైన సోషలిస్టు వ్యవస్థ నేడు క్యాపిటలిస్ట్ దేశాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ సమ సమాజం కోసం కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. ఈ సదస్సులో పిడిఎస్‌యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్.అనిల్, ప్రధాన కార్యదర్శి కె.ప్రవీణ్‌కుమార్ తదితరులు ప్రసంగించారు. అనంతరం నిజాం కళాశాల నూతన కమిటి ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, మరో 64 మంది సభ్యులు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో పవిత్ర, నవ్య, ప్రియా, స్పందన, నవీన్, సాయిప్రసాద్, సాయి, రాకేష్, భీమ్సేన్, నైనిక, విజయ పాల్గొన్నారు.

హుస్సేనీ ఆలంలో డిగ్రీ విద్యార్థిపై దాడి

చార్మినార్, డిసెంబరు 20 ప్రభాతవార్త : పాతబస్తీ కుర్షీదాదేవిడి ప్రాంతంలో డిగ్రీ విద్యార్థిపై నలుగురు వ్యక్తులు కలిసి దాడి జరిపిన సంఘటన హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.హుస్సేనీఆలం ఇన్‌స్పెక్టర్ వీరభద్ర స్వామి కథనం ప్రకారం.. పాతబస్తీ కుర్షీదాదేవిడి ప్రాంతానికి చెందిన మహ్మద్ అహ్మద్ (21) డిగ్రీ విద్యార్థి. కాగా సోమవారం రాత్రి అహ్మద్ తన ఇంటి వద్ద నిలబడి ఉన్నాడు. అదే సమయంలో అహ్మద్ ఇంటి వద్ద అడ్డు, షేహనాజ్, ఇక్బాల్,షపూర్‌లు నిలబడి ఉన్నారు. ఇక్కడ మహిళలు ఉన్నారనివెళ్లి పోవాలని అహ్మద్ వారిని కోరాడు.ఈ విషయంలో వారి మధ్య వివాదం చోటు చేసుకుంది.అహ్మద్‌ను అడ్డు సాకుతో పొడవగా, షెహనాజ్ వాటర్ పైపు లైన్‌తో కాలు మీద కొట్టడంతో గాయాల పాలయ్యాడు. ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎల్‌బి స్టేడియంలో 'క్రైస్తవుల విందు' ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

సైఫాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త: క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన క్రిస్మస్ పండవను పురస్కరించుకుని సిఎం కెసిఆర్ నేతృత్వంలో బుధవారం బషీర్‌బాగ్‌లోని ఎల్‌బి స్టేడియం జరిగే క్రైస్తవుల విందు కార్యక్రమం ఏర్పాట్లను మంగళవారం రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు సమీక్షించారు. ఏర్పాట్లన్నీంటిని క్షుణంగా పరిశీలించారు. సంబంధిత అధికారులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కోప్పుల ఈశ్వర్ రాష్ట్ర మంత్రులు మహమూద్‌ఆలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులతో కలిసి మాట్లాడారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు జరిగే ఈ విందు కార్యక్రమంలో 12 వేల మంది క్రైస్తవుల, పాస్టర్లు పాల్గొంటున్నారని ఈశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులను సత్కరిస్తున్నామని, అవార్డులను ప్రదానం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంత కోసం గత వారం రోజులుగా ప్రభుత్వం ఎంతో కష్టపడి అన్ని ఏర్పాటు చేస్తున్నదని, క్రైస్తవులకు రవాణా సౌకర్యం కూడ కల్పిస్తున్నామని తెలిపారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రతి ఏడాది క్రైస్తవులకు విందు ఏర్పాటు చేసి గౌరవిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. కాగా కోన్ని క్రైస్తవ సంఘాలు ఈ విందును బహిష్కరించాలని పిలుపు నిచ్చి నిరసనలు తెలిపాయన్న విషయాన్ని మంత్రి ఈశ్వర్ దృష్టికి ఒక విలేకరి తీసుకురాగా మంత్రి తలసాని జోక్యం చేసుకుని ఎందుకు

సమావేశంలో మాట్లాడుతున్న కోప్పుల ఈశ్వర్. చిత్రంలో మహమూద్‌ఆలీ, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

అని ప్రశ్నించారు. క్రైస్తవ భవన్ కోసం రెండు ఎకరాల భూమిని సిఎం కేటాయించారని సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటి మేయర్ మోతే శ్రీలతశోభన్, వివిధ శాఖల అధికారులు సి.వి.ఆనంద్, విక్రమ్‌సింగ్‌మోని, వెస్లిన్, చాందు, క్రిస్టియన్ జెఎసి ప్రధాన కార్యదర్శి ఎం.సాల్మన్‌రాజు, మైనార్టి కమిషన్ మాజీ వైస్-ఛైర్మన్ శంకర్‌లూక్ తదితరులు పాల్గొన్నారు.

పంక్షన్ హాల్స్ నిర్మాణం చేసేవిధంగా చూడాలి

తహసీల్దార్ కలిసి వినతిపత్రం సమర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్

అప్జల్‌గంజ్, డిసెంబర్ 20ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గంలో పేదప్రజల సౌకర్యార్థం కోసం రెండు,మూడు మల్టీప ర్పస్, పంక్షన్‌హాళ్లు నిర్మాణం కోసం గోషామ హల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎం.ఆనంద్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ బృందం నాంపల్లి తహసిల్దార్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మంత్రి తలసానిశ్రీనివాస్ యాదవ్ వినతిపత్రం అంద చేయగా, వెంటనే ప్రభు త్వ స్థలాలను పరిశీలించి మల్లిపర్పస్ పం క్షన్‌హాల్స్ నిర్మాణం చేసేవిధంగా చూడాలని తహసీల్దార్‌ను ఆదేశించినట్లు తెలిపారు. నియో జకవర్గంలోని కట్టెమండిలోని హౌజింగ్‌బోర్డు స్థలం,ఎంజెమార్కెట్ విక్రాంతి థియేటర్ ప్రక్క ఉన్న స్థలం, కేందాస్‌మహ్ వద్ద మూడున్నరేళ్ల స్థలాన్ని సర్వే చేసి రిపోర్ట్ ఇవ్వాలని కోరారు.ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జి.నంద్‌కుమార్,దుర్గా, సురేష్, సాజిద్, కమల్,అక్బర్, ఖాజా పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా: కేఏ పాల్

ఎల్.బి.నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సమస్యలు ప్రభుత్వానికి కల్పించడం లేదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సరూర్‌నగర్ ప్రభుత్వ కళాశాలలో మరుగుదిడ్లు, ఇతర వసతులు లేక విద్యార్థులు ఆందొళనకు దిగడంతో సమాచారం తెలిసిన కేఏ పాల్ మంగళవారం ప్రభుత్వ కళాశాలను సంద ర్శించారు. కళాశాలలో కలియ తిరిగి సమస్యలను పరిశీలించారు.

అద్భుతంగా సాగిన త్యాగరాజ

స్వామి, పురందరదాసు కీర్తనల ఆలాపన

చిక్కడపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త: బ్రాహ్మణ సంక్షేమ భవన్, బ్రాహ్మణ సమాజ్ పార్టీ, గ్లోబల్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కళ్ళే గిరిప్రసాద్ శర్మ, శ్రీ త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ స్వామి, పురందరదాసు కీర్తనల ఆలాపన కార్యక్రమం మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రసంకర్త డాక్టర్ అనం లక్ష్మి, పీవిఎస్.ప్రసాద్, బసవరాజు శ్రీనివాస్, చింతపల్లి మంగపతిరావు, తులసీ శ్రీనివాస్, మునిపల్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై నిరుద్యోగుల నిరసన పోరు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 20, ప్రభాతవార్త : తెలంగాణాలో ఉద్యోగ నియామకాలపై టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరుద్యోగుల నిరసన పోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముంబాయి జాతీయ రహదారిని వేదికగా చేసుకొని పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు నిరసన ర్యాలీ చేపట్టారు. మేడ్చల్‌జిల్లా బిజెపి కార్యదర్శి విజిత్‌వర్మ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి జెఎన్‌టియూ వద్ద నిర్వహించిన నిరసన ర్యాలీలో ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బిజెపి ఇంచార్జ్ గజ్జల యోగానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ ఎన్నో ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణాలో కొలువులు కరువయ్యాయని, తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రత్యేక రాష్ట్రం వస్తే మన కొలువులకు కొదవ ఉండదని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని నిరుద్యోగులను మభ్యపెట్టి వారి సహకారంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత వారికి చూపించిన ఆశలన్నీ కెసిఆర్ అడియాశలు చేసాడని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ జీవితాలు బాగుపడతాయని అనుకున్న నిరుద్యో గుల కలలు అన్ని కలలుగానే మిగిలిపోయాయని, కెసిఆర్‌కి ఎన్నికలు వస్తేగానీ ఉద్యోగ నోటిఫికేషన్ల గురించి గుర్తుకురాదని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి నోటిఫికెషన్ల ఆశ చూపడం ఎన్నికలు అయ్యాక మళ్ళీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన కెసిఆర్ ప్రవర్తన ఉందన్నారు. నిరుద్యోగ యువతకు ఇస్తామన్న 3016 రూపాయల నిరుద్యోగ భృతి ఇంకెప్పుడు

నిరసన పోరులో పాల్గొన్న బిజెపి శ్రేణులు, నిరుద్యోగ యువకులు

ఇస్తారని ప్రశ్నించారు. యువతకు హామి ఇచ్చిన ఉద్యోగాలు ఇవ్వకపోతే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో యువత మీకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఖాళీగా ఉన్న ఉద్యోగదాలను భర్తీ చేయాలని లేదంటే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, యువతకు ఎటువంటి సహాయం కావాలన్నా బిజెపి ఎప్పుడు సిద్ధంగా ఉందని, నిరాశపడి ఆత్మహత్యలు చేసుకోవద్దని వారిలో ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ కొరదాల నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, అసెంబ్లీ కో కన్వీనర్ మణిభూషణ్, ఆల్విన్‌కాలనీ డివిజన్ అధ్యక్షులు కమలాకర్, హైదర్‌నగర్ డివిజన్ అధ్యక్షులు నవీన్‌గౌడ్, బిజెవైఎం కన్వీనర్ రామకృష్ణ, అధిక సంఖ్యలో నిరుద్యోగులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఐటి ఉద్యోగి మృతి

చార్మినార్, డిసెంబరు 20 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ కామాటిపుర ప్రాంతంలో ఓ ఐటి ఉద్యోగి అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన సంఘటన మంగళవారం కామాటిపుర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కొమరయ్య కథనం ప్రకారం.. కామాటిపుర పోలీస్ స్టేషన్ పరిధిలోని వజీర్ అలీ మసీదు వెనుక ఉన్న ప్రాంతంలో మహ్మద్ బాసిత్ అలీ (32) హైటెక్ సిటిలోని ఓ ఐటి కంపెనీలలో ఐటి ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ప్రస్తుతం బాసిత్ అలీ ఇంటి వద్ద నుంచే ఆన్‌లైన్ ద్వారా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. కాగా బాసిత్ అలీకి ఇద్దరు భార్యలు కలరు.రెండవ భార్యతో బాసిత్ అలీకి గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం సాయంత్రం ఇంట్లో బాసిత్ అలీ అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని చనిపోయిని బాసిత్ అలీ మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికీ తరలించారు. బాసిత్ అలీని ఎవరైనా హత్య చేశారా.. ఇతర కారాణాలు వల్ల చని పోయాడా అన్నవిషయం పోస్టుమార్టం రిపోర్టులో తెలుస్తుందని ఇన్‌స్పెక్టర్ కొమరయ్య తెలిపారు. కామాటిపుర పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఖైరతాబాద్‌లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: దానం నాగేందర్

ఖైరతాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త: ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధి, ప్రాంతాలలోని బస్తీల, కాలనీలలోని ప్రజాసమస్యల పరిష్కార మార్గమే తమ ధ్యేయమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొంటున్నారు. తమ నియోజక వర్గాన్ని అన్ని రంగాలల్లో అభివృద్ధి చేసి ఖైరతాబాద్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై దృష్టిసారించినట్లు నాగేందర్ అనుచర వర్గం, కొందరు నాయకులు చెబుతున్నారు. మంచి నీరు, డ్రైనేజీలు ఎక్కడా పొంగిపొర్ల కుండా ఉండడం, విద్యుత్ తదితర వంటి సమస్యలను మరోవైపు ఆయన దృష్టికి వచ్చిన పలు సమస్యలపై స్పందిస్తున్నారు. అంతేకాకుండా పెండింగ్‌లో ఉన్నటువంటి వాటిని వెంటనే పరిష్కార మార్గం చూపాలని సంబంధిత అధికారులకు తెలిపారని వారంటున్నారు.

ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారికి దుప్పట్లు పంపిణి

అల్వాల్, డిసెంబరు 20 ప్రభాతవార్త: ఫుట్‌పాత్‌లను తమ ఆవాసంగా చేసుకుని నిద్రిస్తున్న వారికి సత్యసాయి సేవా సమిత ప్రతినిధులు దుప్పట్లు అందించారు. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారు జాము వరకు పట్టణంలో ప్రతినిధులు పర్యటించడం జరిగింది. నిద్రా బంగం కలగకుండా అభాగ్యులుపై దుప్పట్లు కప్పి తమ సేవా దాతృత్వాన్ని ప్రదర్శించడం జరిగింది. మానవ సేవయే మాధవ సేవ అన్న తమ గురువు శ్రీ సత్యసాయి సూచించిన మార్గంలోనే తాము ప్రయాణిస్తున్నామని జిల్లా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కోఆర్డినేటర్ డిసి ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చందన్ నారాయణ రెడ్డి మహేష్ సత్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు: జడ్‌సి మమత

అల్వాల్, డిసెంబరు 20 ప్రభాతవార్త: రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఉండాలని జడ్‌సి మమత సిబ్బందికి స్పష్టం చేశారు. మంగళవారం అల్వాల్‌లో పర్యటించిన ఆమె రాష్ట్రపతి పర్యటన సందర్భంగా తీసుకుంటున్న చర్యలను డిసి నాగమణి ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో వచ్చే రాష్ట్రపతి హకీంపేట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ల్యాండ్ అవుతారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి వెళతారు. రెండు రోజులు పర్యటనలో బాగంగా రాష్ట్రపతి సంచరించే పరిసరాలను జడ్‌సి పరిశీలించారు. రోడ్లు పరిశుభ్రత పట్ల మరింత దృష్టిని కేంద్రీకరించాలని కోరారు. పారిశుధ్యం విషయంలో పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ చిన్నారెడ్డి ఇఇ రాజు డిఇ మహేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

అడ్డగుట్టలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి : బిజెపి నేతలు

జలమండలి జిఎం రమణారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అడ్డగుట్ట బిజెపి నేతలు

అడ్డగుట్ట, డిసెంబర్ 20 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో మంచినీరు సివరేజ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బిజెపి నాయకులు జి.హంసరాజ్, గెల్లు ఉదయ్ యాదవ్‌లు మంగళవారం నసికింద్రాబాద్ జలమండలి జనరల్ మేనేజర్ రమణారెడ్డికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇటీవల అడ్డగుట్టలో నిర్వహించిన పాదయాత్రలో ఆయన దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరిం చాలిన జిఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.నందు పాల్గొన్నారు.

చర్చిలో క్రిస్మస్ గిఫ్టుల పంపిణీ

క్రిస్మస్ గిఫ్టులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బేతిసుభాస్‌రెడ్డి, శాంతిసాయిజన్ శేఖర్

నాచారం, డిసెంబర్ 20 ప్రభాతవార్త: ప్రభుత్వం అందజేసే క్రిస్మస్ గుఫ్టలను నాచారం డివిజన్‌లోని పలుచర్చిలల్లో ఎమ్మెల్యే బేతిసుభాస్‌రెడ్డి, కార్పోరేటర్ శాంతిసాయిన్ శేఖర్ పంపిణీ చేశారు. అన్నపూర్ణకాలనీలోని ఎస్‌పిఎస్ చర్చిలో పలువురి పాస్టర్లకు, క్రైస్తవులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, విఠల్ యాదవ్, నాచారం ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్, కట్టబుచ్చన్న గౌడ్, పాస్టర్లు సునిల్, విలియం, శ్యామ్, స్టీవెన్, బాలమని, ప్రవీణ్, సురేష్, స్వామి, రవికాంత్త, బాలయ్య, తిమోతి, రూపస్‌తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌బోర్డు ఎండి దానకిషోర్‌ను కలిసిన కార్పొరేటర్

చిక్కడపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న మంచినీరు,డ్రైనేజీకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమూర్ వాటర్‌బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ దానకిషోర్‌ను కలిసి మంగళవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నగర నాయకుడు ఎ.వినయ్‌కుమార్‌తో పాటు మాధవరావు కాలనీ, పంచముఖి కిరణవీధి స్థానికులు, సోమిశేట్టి శ్రీనివాస్, సంజయ్, రాజేష్, నాగరాజ్, రమేశ్, కాంతారావు, శేఖర్‌రెడ్డి, బ్రహ్మతదితరులు పాల్గొన్నారు. ఆరు నెలలుగా ఈ పనులు పెండింగ్‌లో ఉన్నాయని ఎండి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించి వాటర్‌బోర్డు ఎండి దానకిషోర్ సమస్యలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్‌పల్లి ప్రాంతంలో క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మయాదవ్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు అశోక్‌రెడ్డి

స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ వాలీబాల్ క్రీడాకారుడు అశోక్‌రెడ్డి

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 20, ప్రభాతవార్త : విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేందుకు తమ వంతు కృషి చేయాలని ప్రముఖ వాలీబాల్ క్రీడాకారుడు అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. కూకట్‌పల్లి జోన్‌లో నారాయణ విద్యా సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా అశోక్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు బావితరానికి బాటలు వేస్తాయని ప్రతి ఒక్కరూ చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి తోడ్పాటు ఇస్తాయన్నారు. క్రీడల్లో విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న నారాయణ విద్యా సంస్థల యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల డిజిఎం గోపాల్‌రెడ్డి, కూకట్‌పల్లి జోన్ ఏజీఎం వి.వేణుగోపాల్, కూకట్‌పల్లి జోన్ నారాయణ విద్యా సంస్థల అద్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ వ్యవస్థ పూర్తి స్థాయిలో ప్రక్షాళన

ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

పాదయాత్రలో ఎమ్మెల్యే

అల్వాల్, డిసెంబరు 20 ప్రభాతవార్త: డ్రైనేజీ వ్యవస్థను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. మంగళవారం అల్వాల్ డివిజన్ పరిధిలోని చినరాయుని చెరువు సమీపంలో కొనసాగుతున్న డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.ఎస్ఎన్‌డిపి నిధులతో ఇప్పటికే మోత్కుల కుంట నుంచి చినరాయుని చెరువు వరకు డ్రైనేజీ నిర్మాణం ఆఖరి దశకు చేరుకుందని ఎమ్మెల్యే వివరించారు. మరో నాలుగు నెలలు కాలంలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ బల్వంత్ రెడ్డి సూర్యకిరణ్ నాగేశ్వర్ రావు సాయిరామ్ కవిత జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వేత్తలు ముందుకు రావాలి : ఎమ్మెల్యే సాయన్న

మారేడ్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే జి.సాయన్న తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న పేద విద్యార్థినీలు ఉన్నత చదువులు చదివేందుకు తగిన ప్రోత్సాహాన్ని అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, వంటి వ్యాపార వేత్తలు ముందుకు రావాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 512 మంది విద్యార్థినీలకు ముంజూరైన చెక్కులను ఎమ్మెల్యే సాయన్న చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి యేటా లాబాల్లోని 5 శాతం డబ్బులను పేద విద్యార్థులకు ఖర్చు ఏసేం దుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మలబార్ గ్రూప్ ఏఎస్‌రావ్ స్టోర్ హెడ్ షిహాబ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు నివేదిత, పిట్ల నాగేశ్, సదానంద్ గౌడ్, రాఖేష్ కుమార్, మారే డ్‌పల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్వల్ పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడద లేకుండా కృషి : కమిషనర్

బ్లూక్రాస్ సంస్థతో ఎంఓయును రెన్యూవల్ చేసిన కమీషనర్

నార్సింగి, డిసెంబర్ 20 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించి, ప్రజలను కుక్కల బెడద నుంచి కాపాడుతున్నామని కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కార్పోరేషన్ కార్యాలయంలో బ్లూక్రాస్ షెల్టర్ డైరెక్టర్ అండ్ సిఎఫ్ఓ కుమారితో ఎంఓయు రెన్యూవల్ ప్రతిని కమీషనర్ అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ గత ఏడాది కాలంగా బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో వందలాది వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించామని, దీంతో గణనీయంగా వీధి క్కుల సంఖ్య తగ్గిందన్నారు. గతంలో వీధి కుక్కలకు సరైన ఆహారం అందక పోవడంతో అవి మనుషులను కరిచేవని, ఇటీవల కుక్కలు కరిచిన సంఘటనలు కనిపించడం లేదన్నారు. గతంలో ఉన్న కుక్కలే వీధుల్లో ఉంటున్నాయని, కొత్తగా కుక్క పిల్లలు పుట్టడం చాలా తగ్గిపోయిందన్నారు. ఈ సంవత్సరం మంచి ఫలితాలు రావడంతో మళ్లీ బ్లూక్రాస్ సంస్థతో చేసుకున్న ఒప్పందంను రెన్యూవల్ చేశామని కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి వివరించారు.

జీవో నెం.71 తో నష్టపోతున్న కార్మికులకు జీతాలు ఇవ్వాలి

కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్

వినతిపత్రాన్ని అందజేస్తున్న సిఐటీయూ నాయకులు

తార్నాక, డిసెంబర్ 20 ప్రభాతవార్త: ఓ.యూలో జీవో నెం.71 తో నష్టపోతున్న కార్మికులకు జీతాలు ఇవ్వాలని కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయూ) అధ్యక్షులు టి.మహేందర్ డిమాండ్ చేశారు. ఓయూలో జరుగుతున్న ఎగ్జిక్యూటివ్ సమావేశం (ఇసి)లో ఒయూలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికుల జీతాలను పెంచాలనే అంశంపై చర్చించాలని ఆయన కోరారు. ఈ మేరకు రిజిస్టర్ ప్రొ.లక్ష్మినారాయణ, ఈసీ మెంబర్ వి.అప్పారావు, సయ్యద్ తలాత్ సుల్తానా, పెరిక శ్యామ్ తదితరులకు వినతిపత్రాలను వేరు వేరుగా అందజేసినట్లు వారు చెప్పారు. తమకు న్యాయం చేస్తామని వారు హామినివ్వడం జరగిందన్నారు. ఈ సందర్భంగా మహేందర్,ఆర్.సితారాం మాట్లాడుతూ ఓయూలో వివిద విభాగాల్లో సుమారు 382 మంది కార్మికులు 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని వారికి సరైన న్యాయం చేయడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్‌రావు, టి.నరేష్,పి. శ్రీనివాస్ నాయక్, డి. బాలకృష్ణ, శివ, ఆర్.లక్ష్మణ్ రాథోడ్, నాగరాజు, సిహెచ్. మోహణ్, లక్ష్మణ్‌గౌడ్, నాగ సత్యం, డి. మహేందర్, అనసూయ, శ్యామల, స్వప్న, సుజాతతో పాటు పలువురు పాల్గొన్నారు.

పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలి

కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కొత్త అధ్యక్షులు సమీర్ వలీ ఉల్లా,చార్మినార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కె.వెంకటేష్ తదితరులు

చార్మినార్,డిసెంబరు 20 ప్రభాతవార్త : పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కె.వెంకటేష్ అన్నారు.గాంధీ భవన్‌లో మంగళవారం హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సమీర్ వలి ఉల్లా అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయటానికి అన్ని వర్గాల నేతలను కలుపుకుని జిల్లా నూతన అధ్యక్షులు సమీర్ వలి ఉల్లా పాటు పడాలని కోరారు.ఈ కార్యక్రమంలోచార్మినార్ కాంగ్రెస్ నాయకులు అస్గర్ అలీ,టి.చంద్రశేఖర్,జి.దినేష్,కె.సురేష్ బాబు,ముస్లాఫాఅలీ,అస్లాంతో పాటు పలువురు పాల్గొన్నారు.

నాయి బ్రహ్మణుల వృత్తి పరిరక్షణకు అసెంబ్లీలో చర్చించి జిఓ తీసుకువస్తా

కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు కెపివివేకానంద్

కుత్బుల్లాపూర్ నాయి బ్రాహ్మణ సేవాసంఘ సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, డిసెంబరు 20 ప్రభాతవార్త : నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి తమప్రభుత్వం కట్టుబడి వుందని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్స్‌లో జరిగిన కుత్బుల్లాపూర్ నాయిబ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో గత 45రోజులుగా నిర్వహిస్తున్న నాయిబ్రాహ్మణ సంకల్పదీక్ష ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు తమ హకుకల సాధనకోసం సంఘటితంగా ముందుకువస్తే ప్రభుత్వపరంగా వాటి పరిష్కా రానికి చర్యలు చేపడతామని హామీఇచ్చారు. కార్పొరేట్ సంస్థలు నాయి బ్రాహ్మణుల వృత్తిలోకి రాకుండా అసెంబ్లీలో చర్చించి జిఓను విడుదల చేసేందుకు తగినచర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గపరిధిలోని గాజులరామా రంలో నాయి బ్రాహ్మణుల కమిటీహాలు నిర్మాణానికి తగిన చర్యలు చేపడతామని హామీఇచ్చారు. సమావేశంలో నాయిబ్రాహ్మణ సంఘ రాష్ట్ర నాయకులు పాల్వాయి శ్రీనివాసులు, వికాస్‌నాయి, ప్రధానకార్యదర్శి పరమేశ్‌నాయి, శ్రీనివాస్‌నాయి, రాచమల్ల బాలకృష్ణ, ఆనంద్, ధన్‌రాజ్, ఎ.రేణయ్య నాయి, పరమేశ్‌నాయి, శ్రీనివాస్‌నాయి, రవిబాబునాయి, సురేశ్‌నాయి, మహేందర్‌నాయి, మీడియా ప్రచారకార్యదర్శి బంటు ప్రవీణ్‌నాయి, బిక్షపతి నాయి, ఎస్.ఎం.ఎస్.సురేశ్‌నాయి, హనుమంతునాయి, వెంకటేశ్‌నాయి, కుమార్‌నాయి, మైలారం యాదగిరినాయి, సురేందర్‌నాయి, నిజాంపేట్ ఎల్లయ్యనాయి, తెలంగాణ రాష్ట్ర ప్రజా యువజన యువశక్తినాయి, బాలాజీ నాయి, వి.ఎస్.ఆర్.వెంకట్, ఎ.సాయినాయి తదితరులు పాల్గొన్నారు.

విఎస్టీ వర్కర్స్ యూనియన్ ఎన్నికల్లో ఎన్ఎన్ఆర్ గ్రూప్ ఘనవిజయం

5వసారి అధ్యక్షుడిగా గెలుపొందిన విఎస్ఆర్

ఈ విజయం నాయిని నర్సింహారెడ్డికి అంకితం

విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా గెలుపొందిన శ్రీనివాస్‌రెడ్డి విజయోత్సవ ర్యాలీ

చిక్కడపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త: విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికల్లో ఎన్ఎన్ఆర్ గ్రూప్ తరఫున పోటీ చేసిన మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి అల్లుడు, రామ్‌నగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి తన సమీప ప్రత్యేర్థి ఐఎన్‌టియుసి నేత, మాజీఎంపి డాక్టర్ జి.సంజీవరెడ్డిపై 257 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. బాగ్‌లింగంపల్లి యూనియన్ కార్యాలయంలో ఎన్నికల పోలింగ్‌లో మొత్తం ఓట్లు 405 కాగా 397 కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వి.శ్రీనివాస్‌రెడ్డికి 327 ఓట్లు పోల్‌కాగా జి.సంజీవరెడ్డికి 70 ఓట్లు పోల్ అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కార్మిక శాఖ జంటనగరాల జాయింట్ కమిషనర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి వివరించారు. ఎన్నికల కౌంటింగ్ అనంతరం 257 ఓట్లతో శ్రీనివాస్‌రెడ్డి గెలుపొందినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, కోశాధికారి ప్రభాకర్, చీఫ్ వైస్‌ప్రెసిడెంట్ థాంప్సన్, నరేందర్‌గౌడ్, రవియాదవ్, టిఆర్ఎస్ నేతలు రేషం మల్లేష్, సిరిగిరి కిరణ్, సిరిగిరి శ్యామ్, నేతా శ్రీనివాస్, కార్తీక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ విజయం నాయిని నర్సింహారెడ్డికి అంకితం : వి.శ్రీనివాస్‌రెడ్డి

వరుసగా 5వ సారి విఎస్టీ కార్మికులు తనపై నమ్మకాన్ని ఉంచి గెలిపించారని, ఈ విజయం మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డికి అంకితమిస్తున్నట్లు విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా గెలుపొందిన వి.శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. కార్మికులకు పలుమార్లు వేతన ఒప్పందం, పదోన్నతులు, ఇంక్రిమెంట్స్ ఇప్పించడం జరిగిందన్నారు.

ట్రెజరీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా గంగుల పురుషోత్తం రెడ్డి

నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త: తెలంగాణ ట్రెజరీ, అకౌంట్స్ గెజిటెడ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా గంగుల పురుషోత్తం రెడ్డి ఎన్నికయ్యారు. ఈమేరకు రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల్లో నమీంవ ప్రత్యర్థి ప్రదీప్‌కుమార్‌పై 30ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఫలితాలను ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు విడుదల చేశారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పురుషోత్తమ రెడ్డి ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ఎస్‌టివోగా పనిచేస్తున్నారు. కాగా అసోసియేషన్ సహ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శిగా పరుశురామ్‌తోపాటు ఆరుగురు ఉపాధ్యక్షులు, ఐదుగురు కార్యదర్శులతోపాటు ఇతర కార్యవర్గం ఎన్నికైంది. ఈసందర్భంగా తనపై నమ్మకం ఉంచి భారీ మెజార్టీతో గెలిపించిన ఉద్యోగులకు అండగా నిలబడతానని అన్నారు.

ప్యానెల్ లాయర్లు, లీగల్ ఎయిడ్ కౌన్సెల్స్‌కు సెన్సిటైజేషన్ ప్రోగ్రామ్

నాంపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త : జాతీయ న్యాయసేవాధికార సంస్థ న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాలమేరకు మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, సెషన్స్‌జడ్జి బి.పాపిరెడ్డి అధ్యక్షతన మెట్రోలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైశ్వాల్ ఆధ్వర్యంలో మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు భనవం నాంపల్లిలో న్యాయసేవాధికార సంస్థ సమావేశమందిరంలో ప్యానల్ లాయర్లు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్‌కు, రిటైనర్ లాయర్లకు, మీడియేటర్లకు సెన్సిటైజేషన్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బి.పాపిరెడ్డి ప్యానల్ లాయర్లు, రిటైనర్ లాయర్లు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్, మీడియేటర్ల, అప్‌గ్రేడేషన్ గురించి, లబ్దిదారులకు గుణాత్మకమైన న్యాయసేవలను అందేలా చేయడంపై అవగాహన కల్పించారు. అలాగే క్రిమినల్ ట్రైల్‌లో క్రాస్ ఎగ్జామినేషన్ చేసేటప్పుడు జాగ్రత్తగా చేయాలని సూచించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

అశోక్‌నగర్‌లో నాలా పూడికతీత కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

సైఫాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ చెప్పారు. ఇందుకు సంబంధించి ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారని, ప్రజలు కూడా సహకరించాలని ఆమె కోరారు. ప్రజల సహకారం లేనిదే ఏ పనులు సాధ్యం కావన్నారు. మంగళవారం అశోక్ నగర్ నుంచి నారాయణగూడ వరకు ఉన్న నాలాలో పూడికతీత కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా ఆమె మాట్లాడారు. నాలాలో ఉన్న చెత్తా, చెదారాన్ని జిహెచ్ ఎంసి సిబ్బందితో తోలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు దుర్గా ప్రసాద్, దివ్యా, శివ, బిజెపి నాయకులు రామన్‌గౌడ్, నర్సింగ్ ముదిరాజ్, జాకి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి నియోజకవర్గం ఓబిసి కన్వీనర్‌గా కొడిచర్ల వినోద్

మీడియా సెల్ కన్వీనర్‌గా మహేందర్ నియామకం

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 20, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఓబిసి కన్వీనర్‌గా కొడిచెర్ల వినోద్‌కుమార్, నియోజకవర్గ ఓబిసి మీడియా సెల్ కన్వీనర్‌గా మహేందర్‌లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ బిజెపి నాయకులు టిటిడి బోర్డు అడ్వైజరీ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావును వివేకానందనగర్‌లోని వడ్డేపల్లి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు కుడిచర్ల వినోద్, మహేందర్‌లను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసే దిశగా తమవంతు కృషి చేయాలని సూచించారు. కష్టపడి పని చేసే కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటానని చెప్పారు.

ప్రభుత్వం సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందిస్తుంది : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

ఖానాపూర్‌లో టిఎల్ఎం మేళా ప్రారంభం

ఖానాపూర్ గ్రామంలో టీచింగ్ లర్నింగ్ మెథడ్స్ మేళాను ప్రారంభిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, డిసెంబర్ 20 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందిస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండల విద్య

కంటోన్మెంట్‌పై టిఆర్ఎస్ ప్రభుత్వంది సవతి ప్రేమ: రామక్రిష్ణ

7వ వార్డు బంజారా కాలనీలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న బోర్డు సభ్యుడు రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: తెలంగాణలోని గ్రేటర్ నడిఒడ్డులో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతం ప్రజలపై ముఖ్య మంత్రి కేసిఆర్ సవతి ప్రేమ చూపడం సరైంది కాదని కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు జె.రామక్రిష్ణ తెలిపారు. మంగళవారం కంటోన్మెంట్ బోర్డు పరిధి లోని 1 వార్డు న్యూ బోయిన్‌పల్లి, పవన్ విహార్ కాలనీ, 7వ వార్డులోని ఐఓబి ప్రాంతాల్లో పర్యటించి ప్రజా ఎసమస్యలు అడిగి తెలుసుకున్నారు. కంటోన్మెంట్‌లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజలకు 80 లక్షల గ్యానన్ల నీటి ఎసరఫరా చేయాల్సి ఉండగా, 50 లక్షల గ్యానన్ల నీరు మాత్రమే సరఫరా చేస్తుం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డు ప్రజలకు సరిపడే విధంగా మంచినీరు అందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భానుక మల్లికార్జున్, బి.ఎన్.శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్ రెడ్డి, పి.బి.రెడ్డి, చౌదరి, కె.ఆర్.రెడ్డి, నాగేందర్, భూపతి, వై.వి.రావ్ పాల్గొన్నారు.

నేటికి తెలుగుదేశం చేసిన అభివృద్ధే కనిపిస్తుంది

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

సమావేశంలో ప్రసంగిస్తున్న సాయిబాబా

ధర్నాచౌక్, డిసెంబర్ 20, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంను అవినీతిలో దేశానికే ఆదర్శంగా నిలిపారని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. మంగళవారం లోయర్‌ట్యాం క్‌బండ్‌లోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో వేలాది మంది అమాయక విద్యా ర్థుల బలిదానాలతో సాధించుకున్న తెలం గాణ రాష్ట్రం కేసీఆర్ కుటుంబం చేతుల్లో చిక్కుకుపోయి, దీనస్థితికి చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టేసి, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రంను అప్పుల్లో ముంచివేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని ధ్వజమెత్తారు. అమాయక ప్రజలకు కల్లబొల్లి మాటలు చెబుతూ అధికారమే పరమావధిగా ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ నగరంలో నేటికీ తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధే కనిపిస్తుం దని, ఆనాడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాధించిన ప్రగతి వల్లనే ఈరోజు రాష్ట్రానికి ఆదా యం సమకూరుతోందని, ఆ ఆదాయంతోనే తెలంగాణ ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. బంధువులకు, కుటుంబ సభ్యులకు పెద్ద పీట వేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ నియంతలా పరిపాలన కొనసాగిస్తున్న కేసీఆర్‌కు రాష్ట్ర సరిపోవటం లేదంటూ భారత రాష్ట్ర సమితి అనే పేరుతో దేశాన్ని సైతం మింగే ఆలోచనలో కేసీఆర్ ఉండటాన్ని ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధానకార్యదర్శి పి.బాలరాజ్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, జోగింధర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ: మహేందర్‌గౌడ్

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో రెండో రోజు జరిగిన శానిటేషన్ డ్రైవ్‌లో పాల్గొన్న మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

నార్సింగి, డిసెంబర్ 20 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహి స్తున్నామని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కార్పోరేషన్‌లో జరిగిన "శానిటేషన్ డ్రైవ్" కార్యక్రమంలో మేయర్ పాల్గొని కార్మికులకు, సూపర్ వైజర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు, ఇంటి పరిసరాలు, రోడ్లు అన్ని పరిశుభ్రంగా ఉంటేనే అంటు వ్యాధులను వ్యాపింపచేసే దోమలు, ఈగలు వృద్ధి అరికట్టబడుతుం దన్నారు. ఇంటిని శుభ్రం చేసుకొని చెత్తను రోడ్లపై వేయకూడదని, ఇళ్ల ముందుకు వచ్చే ఆటోలలోనే వేయాలని సూచించారు. ప్రజల సహకారం ఉంటేనే ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతుందని, ప్రజలందరూ చెత్తను విధిగా ఆటోల్లో వేయాలని తెలిపారు. వీలైతే తడి,పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడం మంచిదన్నారు. ఇళ్లల్లో తయారయ్యే చెత్త నుంచి ఎరువును తయారు చేసే విధానంను కూడా తెలిపేందుకు మా శానిటేషన్ సిబ్బంది సిద్ధంగా ఉందని, ఆసక్తి ఉన్న వారు వారిని సంప్రదించాలన్నారు. మీ ఇంటిలోని చెత్త నుంచి సేంద్రీయ ఎరువును తయారు చేసుకొని, పెరట్లోని మొక్కలకు వేసుకుంటే ఏపుగా పెరుగుతాయని మేయర్ మహేందర్‌గౌడ్ సూచించారు. కార్పోరేషన్ పరిధిలోని కార్పోరేటర్లు, అధికారులంతా ఈ శానిటేషన్ డ్రైవ్‌లో పాల్గొని ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన పెంచాలని తెలిపారు.

ఏపీ ఉద్యోగులను తెలంగాణకు తీసుకోవద్దు

తెలంగాణ పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బాలకృష్ణ, జిటీ జీవన్, వెంకటేశ్వర్‌రావు

హైదరాబాద్, డిసెంబరు 20,ప్రభా తవార్త: ఇటీవల ఏపి సిఎస్ 1800 మంది ఉద్యోగులను శాశ్వతంగా తెలంగాణకి బదిలీ చేయడానికి సంబంధించిన లిస్ట్ పంపానరని వారు మళ్ళీ వచ్చి లోకల్‌క్యాడర్‌లోకి వసేనత ఇక్కడి వారికి ప్రమోషన్లు, యువతకు ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతాయని కావున ఏపి ఉద్యోగులను తెలంగాణ ప్రభుత్వం తీసుకోవద్దని తెలంగాణ పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈమేరకు మంగళవారం తెలంగాణ టెక్నాలజీ సర్వీస్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ చైర్మన్ బాలకృష్ణ, సెక్రటరీ జనరల్ జిటి జీవన్, టిఎస్‌టిఎస్ఎల్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరావులు మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏపి నుంచి రావాల్సిన 75కోట్లను టిఎస్‌టిసిఎల్‌కు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గోపీకృష్ణ, అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, కోచైర్మన్ బి.వెంకటేశ్వర్‌రావు, యాదయ్య, చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు సురేష్‌కుమార్, శ్రీనివాస్, రవికుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బాబురెడ్డి, వివిధ కార్పొరేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

సెంట్రింగ్ కార్మికులు ఎక్కడైనా పనిచేసుకోవచ్చు

సమావేశంలో ప్రసంగిస్తున్న సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు

ధర్నాచౌక్, డిసెంబర్ 20, ప్రభాతవార్త: సెంట్రింగ్ కార్మికులు ఎక్కడైనా పనిచేసుకోవచ్చు నని, దీనికి ఎటువంటి నిబంధనలు లేవని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షు లు పి.కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎండి చాంద్ పాషా, కోశాధికారి సి.విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఇందిరాపార్కు వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నగరానికి చెందిన సెంట్రింగ్ కార్మికులు వేరే ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకుంటూ ఉంటే కొందరు అడ్డుకుంటున్నారని, ఇది సరియైనది కాదని హెచ్చరించారు. యాదగిరిగుట్ట ప్రాంతానికి చెందిన సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వారు ఇతర ప్రాంతాల నుండి వచ్చే సెంట్రింగ్ కార్మికులను పనిచేయకుండా అడ్డుకుంటున్నారని, ఈ సమస్యను పరిష్కరించామని గుర్తు చేశారు. సెంట్రింగ్ కార్మికులు నగరంతో పాటు ఎక్కడికైనా వెళ్లి పనులు చేసుకోవచ్చునని, ఈ విషయంలో ఎటువంటి నిబంధనలు లేవని, ఎవరికైనా సమస్య ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ప్రధాన కార్యదర్శి ఏ.యాదగిరి, జే.హరియాదవ్, కనకరాజుగౌడ్, ఏ.ప్రవీణ్, ఎండి అహ్మద్, మీర్జా షాకత్, ఈశ్వర్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, జగన్, సాయిబాబా, ఖలీల్, షకీల్, సెంట్రిగ్ కార్మికులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి మహాపడి పూజను ఎస్.ధన్‌రాజ్‌గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈపూజ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ తలసాని సాయికిరణ్‌యాదవ్ పాల్గొన్ని ప్రత్యేకపూజలు చేశారు. ఈపూజకార్యక్రమంలో అయ్యప్పస్వాములు,భక్తులు పాల్గొన్నారు.

2కోట్లతో సీసీ రోడ్డు,డ్రైనేజీ పైపులైన్లు ఏర్పాటు

సమస్యలపై స్థానికులతో మాట్లాడుతున్న సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, డిసెంబర్ 20 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ సూరారం కాలనీ కూన మహలక్ష్మీనగర్‌లో మంగళవారం మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి ప్రజా సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను సురేష్‌రెడ్డి దృష్టి తీసుకువచ్చి పరిష్కరించాలని విన్నవించారు. అనంతరం సురేష్‌రెడ్డి మాట్లాడుతూ సుమారు రూ.2కోట్లతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పైపులైన్లు ఏర్పా టు చేయించామని, త్వరలోనే మిగిలిన సమస్యల ను పరిష్కరిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా మంజీరా నీటి కనెక్షన్ తీసుకొని మీటర్లు ఏర్పా టు చేసుకున్నవారికే ఉచితంగా నీటి సరఫరాను అందిస్తామన్నారు.తాను ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ఏదైనా సమస్యలు ఎదురై నప్పుడు తన దృష్టికి తీసుకువ స్తే పరిష్కరించడంలో ముం దుంటానన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ ఏఈ రవి, సూపర్‌వైజర్ రాంబాబు, బస్తీ,కాలనీ సభ్యులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కేరళలో విజయవంతంగా ముగిసిన ఎఐటియుసి జాతీయ మహాసభలు

సైఫాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త: కేరళ రాష్ట్రంలోని అల్ల పూజలో జరిగిన ఎఐటియుసి జాతీయ మహాసభలు మంగళవారంతో విజయవంతంగా ముగిశాయి. ఈ నెల 16వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు ఈ సభలు జరిగాయి. ఈ దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఈ మహాసభలలో చర్చించి పలు తీర్మానాలను ఆమోదించడం జరిగింది. ఈ మహాసభల్లో జాతీయ ఉపా ధ్యక్షులుగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహమ్మద్ యూ సఫ్ ఎన్నికైనారు. జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎస్.బాల్ రాజ్, వాసిరెడ్డి సీతారామయ్య, ఎం.నర్సింహతోపాటు మరో 24మంది జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైనారు.

టీటీడీపీ అధికార ప్రతినిధిగా బుగిడి అనూప్ కుమార్

బుగిడి అనూప్ కుమార్‌కు నియామక పత్రం అందజేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్

మెహిదీపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త : టీటీడీపీ అధికార ప్రతినిధిగా కార్వాన్ నియోజకవర్గానికి చెందిన బుగిడి అనూప్ కుమార్ నియమితులైనారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముది రాజ్ ఆయనకు పార్టీ కండువా కప్పి నియామక పత్రాన్ని అందజేశారు. కార్వాన్ నియోజకవర్గంలో గతంలో టీడీపీ లో పనిచేసిన అనూప్ కుమార్ తెలంగాణ ఉద్యమ సమ యంలో టీఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. నేడు సొంతగూటికి చేరడం ఎంతో సంతోషంగా ఉందని బుగిడి అనూప్ కుమార్ తెలిపారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేన్,కెఆర్.రాజ్‌కుమార్‌లు

బేగంబజార్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: కిస్మస్ పండుగ ను, పురస్కరించుకుని టిఎన్‌జిఓ విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించా రు. ఈ వేడుకల్లో హైదరాబాద్ జిల్లా టిఎన్‌జిఓ అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ పాల్గొన్ని కేక్‌కట్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అన్ని వర్గాలపండుగలను గౌరవించడం సంతోషదాయక మన్నారు. ఈకార్యక్రమంలోటిఎన్‌జిఓ విద్యాశాఖ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,టిఎన్‌జిఓ విద్యాశాఖ ప్రతినిదులు డేవిడ్, ఎం.బాస్కర్, ప్రేమ్, రవి, రుగేష్, జయంతిరెడ్డి, శివ, రమేష్, విలయమ్స్, జేమ్స్, రాణి, సంధ్య, జాన్, దేవిప్రసాద్, విజ యలక్ష్మి, శ్రీకాంత్, జీవన్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ముసాయిదా ప్రకటన
GHMC

GHMC, గాజులరామారం సర్కిల్‌నకు దిగువ తెలుపబడిన క్రీడా పరికరములు సరఫరా కోసం అర్హత గల సంస్థలు/ఏజెన్సీల నుండి సీల్డు కొటేషన్లు ఆహ్వానింపబడుచున్నవి. వివరములు దిగువ విధంగా గలవు: వ.నెం. 1) మెాడల్: బాస్కెట్ బాల్ పరికరాలు, వివరణ: బాస్కెట్‌బాట్ పోల్, బోర్డ్, రింగ్, పెయింటింగ్ యూనిట్: ప్రతీది. 2) వాలీబాల్ పరికరాలు, వివరణ: వాలీబాల్ పోల్స్, నెట్ (3) CI గ్రిల్, వివరణ: కాస్ట్ ఐరన్ గ్రిల్స్, యూనిట్: కేజీ (4) గ్లాస్ షార్ట్, వివరణ: కాంపౌండ్ వాల్‌పై గ్లాస్ షార్ట్: యూనిట్: వ.మీ. 5) చిన్నపిల్లల క్రీడా పరికరాలు (i) స్ట్రెయిట్ స్లైడ్ (ii) వేవ్‌స్లైడ్, (iii) జాయినింగ్ స్ట్రెయిట్ స్లైడ్ (iv) డబుల్ స్లైడ్ (v) డబుల్ కర్వ్ స్లైడ్ (vi) స్పైరల్ స్లైడ్ (vii) డబుల్ వేవ్ స్లైడ్ (viii) కర్వ్ టన్నెల్ స్లైడ్ (ix) స్ట్రెయిట్ టన్నెల్ స్లైడ్ (x) స్పైరల్ టన్నెల్ స్లైడ్ (xi) స్పైడర్ నెట్ (xii) స్ట్రెయిట్ నెట్ (xiii) టార్నాస్ స్టెప్పర్ (xiv) హారిజంటల్ ల్యాడర్ (xv) ట్విస్టెడ్ క్లయింబర్ (xvi) మంకీ బార్ (xvii) స్నేక్ బార్ (xviii) మేజిక్ రెయిన్‌బో (xix) క్రాలింగ్ టన్నెల్, (xx) రాక్ అండ్ నెట్ క్లయింబర్ (xxi) బ్యాలెన్సింగ్ బ్రిడ్జ్ (xxiii) మల్టి క్లయింబర్ (xxiii) హార్స్ MGR (xxiv) రివాల్వింగ్ సపోర్ట్ ప్లాట్‌ఫాం MGR (xxv) రివాల్వింగ్ ప్లాట్ ఫాం MGR (xxvi) డక్ MGR (xxvii) సిట్టింగ్ MGR (xxviii) సీసా సింగిల్ 2-సీటర్ మరియు 4 సీటర్ (xxix) సీసా డబుల్ 4-సీటర్ (xxx) హార్స్ సీసా 2-సీటర్ (xxxi) డోనాల్డ్ డక్ రైడర్ (xxxii) హార్స్ రైడర్ (xxxiii) టైగర్ రైడర్ (xxxiv) డాల్ఫిన్ రైడర్ (xxxv) రెగ్యులర్ స్వింగ్ 2-సీటర్ (xxxvi) ఆర్క్ స్వింగ్ 2-సీటర్ (xxxvii) గార్డెన్ స్వింగ్ (xxxviii) సర్క్యులర్ స్వింగ్ (xxxix) గ్రానైట్ బెంచీలు (xl) ప్రూట్ ధీమ్ బెంచీలు. గమనిక: (i) సీల్డు కొటేషన్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము, గాజులరామారం సర్కిల్-26, GHMC వారికి 24.12.2022నకు ముందుగా సంస్థలు/ఏజెన్సీల లెటర్ హెడ్‌ల పై సమర్పించవలెను. (ii) కోట్ చేయబడిన ధరపై 18% GST ని అదనంగా చూపవలెను. (iii) లెటర్ హెడ్‌పై GST నెంబరును తెలుపవలెను. (iv) అన్ని నిర్దేశితాలను గాజులరామారం సర్కిల్ కార్యాలయం నుండి పొందవలెను. సంప్రదించాల్సిన నెం. భద్రేశ్వర రావు 7799722939.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, గాజులరామారం సర్కిల్-26, GHMC.

DIPR.No.10367-PP/CL/Advt/1/2022-23 తేదీ: 20.12.2022

విద్యార్థులు నేడు విద్యను కొనుక్కుంటున్నారు

రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణా సంస్థ మాజీ డైరెక్టర్, విశ్రాంత ఉపాధ్యాయుడు, డి.శేషగిరిరావు

శేషగిరావును దంపతులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

సైఫాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త: నేడు విద్యార్థులు విద్యను ఖరీదు చేసుకోవడం దురదృష్టకరమని రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణా సంస్థ మాజీ డైరెక్టర్, విశ్రాంత ఉపాధ్యాయుడు, డి.శేషగిరిరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత విద్యకు నోచుకోలేని విద్యార్థులకు చదువు అందించడమే లక్ష్యంగా విద్యా సంస్థలు సేవా ధృక్పథంతో పనిచేయాలని, వ్యాపార కోణంలో ఆలోచించరాదని ఆయన సూచించారు. మలక్‌పేట కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1969 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నారాయణగూడలోని ఒక హోటల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు విద్యా రంగంలో ప్రభుత్వ విద్యా సంస్థలు కీలకపాత్రను పోషించాయని, ముఖ్యంగా దళితులు, గిరిజనులు, బిసి విద్యార్థులు చదువుకోవడానికి ఒక వేదికగా మారాయన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులను మరిచిపోకుండా వారిని గౌరవించడం మన బాధ్యతగా భావించి సత్కరిస్తున్నామన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరిని మరొకరు అలింగనం చేసుకుని నాటి మరువురాని సంఘటలను గుర్తు చేసుకున్నారు. ఈ సమ్మేళనంలో సిటి పార్థ సారథి, సి.నర్సింహారావు, పి.వెంకటేశ్వర్లు, ఎల్.హనుమంతరావు, పోతరాజు, మోహన్‌ప్రసాద్, సత్యవాణి, రమాదేవి పాల్గొన్నారు.

లాంగ్‌జంప్, షాట్పుట్ దూరాలను తగ్గించాలి : డీవైఎఫ్ఐ డిమాండ్

ధర్నాచౌక్, డిసెంబర్ 20, ప్రభాతవార్త: ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకాల్లో నిర్వహించే దేహదారుఢ్య పరీక్షలలో లాంగ్‌జంప్, షాట్పుట్ లలో తెలంగాణ ప్రభుత్వం పెంచిన దూరాలను తగ్గించాలని డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎండి జావిద్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన చేస్తూ ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలలో తెలంగాణ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇటీవల తెలంగాణ ప్రభుత్వం లాంగ్ జంప్ దూరాన్ని 3.8 మీటర్ల నుండి 4 మీటర్లకు, షాట్పుట్ దూరాన్ని 5.6 మీటర్ల నుండి 6 మీటర్లకు పెంచారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఈ విధంగా దూరాలను పెంచటం వల్ల అభ్యర్థులు నష్టపోతున్నారని, అదేవిధంగా డిజిటల్ ద్వారా ఎత్తు కొలిచే సందర్భంలో కూడా సాంకేతిక లోపం వల్ల చాలా మంది అభ్యర్థులు నష్టపోతున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, ఎత్తు కొలతను మ్యాన్యువల్‌గా తీసుకోవాలని, అదేవిధంగా లాంగ్‌జంప్, షాట్పుట్‌లలో పాత విధానాన్నే అమలుచేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

గ్రంథాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు

గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అయాచితం శ్రీధర్

చిక్కడపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త: రాష్ట్రంలో గ్రంథాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అయాచితం శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాల యంలో ఉద్యోగులు, అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అయా చితం శ్రీధర్ మాట్లాడుతూ పౌరగ్రంథాలయ శాఖ సంచాలకులు శ్రీనివాస్‌చారి, డిప్యూటీ డైరెక్టర్ హరిశంకర్, అపర్ణ, గ్రంథాలయ సంస్థ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు దర్గా దయాకర్‌రెడ్డి, కార్యదర్శి సురేశ్‌బాబు, ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అయోద్య, బొల్లం మహేందర్, ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్, వెంక టేశ్, సుఖేష్, అవినాష్, వెంకటటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగు లకు పదోన్నతుల గురించి, అప్‌గ్రేడేషన్ గురించి అలాగే గల్లంతైన పుస్తకాల రైట్‌ఆఫ్ గురించి సమావేశంలో చర్చించారు. పదవి విరమణ చేసిన ఉద్యోగులకు సంబంధించి పోయిన పుస్తకాల రద్దు విషయంలో చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

అయ్యప్పస్వామి దర్శనంతో మానసిక ప్రశాంతత

చింతల్ డివిజన్ ఎన్ఎల్‌బి నగర్ భక్తవర వీరాంజనేయస్వామి ఆలయంలో ఆయ్యప్పస్వాముల ఇరుముడి పూజలో శాసనసభ్యులు కె.పి.వివేకానంద్, సంక్షేమ సంఘ అధ్యక్షులు కె.పి.వెంకటేశ్‌గౌడ్, నాయకులు తంగ లక్ష్మారెడ్డి, మక్సూద్‌అలీ, బసవరాజు గురుస్వామి

కుత్బుల్లాపూర్, డిసెంబరు 20 ప్రభాతవార్త : అయ్యప్పస్వామి కరుణాకటాక్షాలతో భక్తులు క్షేమంగా వెళ్లి మానసిక ప్రశాంతతో తిరిగి రావాలని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. సోమవారం చింతల్ డివిజన్ ఎన్.ఎల్.బి.నగర్ లోగల శ్రీ భక్తవర వీరాంజనేయస్వామి ఆలయంలో బసవరాజుగురు స్వామితో పాటు పలువురు భక్తులు అయ్యప్పస్వామి మాల ఇరుముడి కార్యక్రమం లో ఆయన పాల్గొని స్వాములకు పీఠ్కొలు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు నలభై రోజులు దీక్షచేసి స్వామివారి దర్శనంతో పుణీలవు తుండటం మానసిక ప్రశాంతలకు వీలవుతుందన్నారు. కార్య క్రమంలో నాయకలు బసవరాజు గురుస్వామి, టిఆర్ఎస్ నాయకులు తంగ లక్ష్మారెడ్డి, మక్సూద్‌ఆలీ, కె.పి.వెంకటేశ్ గౌడ్ పాల్గొన్నారు.

ఆరాంఘర్‌లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఆవిష్కరణ

బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

చార్మినార్, డిసెంబరు 20 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బి.జె.ఆర్.చౌరస్తా (ఆరాంఘర్)లో భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా న్ని మంగళవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసన సభ్యులు టి.ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ప్రతిష్టాత్మాకమైన సామాజికన్యాయం సూత్రాల ప్రాముఖ్యతపై చాలా బలమైన ప్రాధాన్యత ఇచ్చిన వారిలో బాబు జగ్జీవన్ రామ్ కూడ ఉన్నారని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడు,సంఘ సంస్కర్తతో పాటు నలభై సంవత్సరాలు పాటు మం త్రి పదవులను నిర్వహించటమే కాకుండ భారత దేశ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ పని చేశారని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అర్చన ప్రకాష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

పేదవారికి ఉన్నంతో సహాయం చేయాలి

మోతీనగర్‌కు చెందిన వికలాంగునికి తోపుడు బండిను అందజేస్తున్న ఆక్రిడ్జ్ ఇంటర్నేనల్ స్కూల్ విద్యార్థి అనుమూల్ చద్దా

యూసుఫ్‌గూడ,డిసెంబర్ 20, ప్రభాతవార్త : పేదవారికి ఉన్నదానిలో కొంత సహాయం చేసి నపుడు జీవితంలో నిజమైన తృప్తి కలుగుతుందని గూడురు శ్రీధర్‌రెడ్డి అన్నారు.మోతీనగర్‌కు చెందిన రాజు అనే వికలాంగునికి ఆక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి అనుమూల్ చద్దా తన పాకెట్ మనీ నుంచి తోపుడు బండిని గూడురు శ్రీధర్‌రెడ్డి సహ కారంతో అందజేయగా వికలా

చిలుకానగర్‌లో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు : మేయర్

చిలుకానగర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

ఉప్పల్, డిసెంబరు 20 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్‌లో రూ.2కోట్ల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను మంగళవారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. డివిజన్ పరిధిలోని బాలేందర్‌షాపు వద్ద రూ.65 లక్షలతో సిసిరోడ్డు, బీరప్పగడ్డ కమ్యూనిటిహాల్ వద్ద రూ.55 లక్షలతో సిసిరోడ్డు, మల్లికార్జుననగర్ కాలనీలో రూ.80లక్షలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌నాయకత్వంలో గ్రేటర్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అధికంగా నిధులు కేటాయిస్తున్నామన్నారు. ముఖ్యంగా అండర్‌పాస్‌లు, సిఆర్‌ఎంపి ద్వారా రోడ్లు అభివృద్ధి చేయడంతోపాటు, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాదచారుల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పంకజ, డిసి అరుణకుమారి, ఇంజనీర్ నాగేందర్, డిఇ నిఖిల్‌రెడ్డి, ఎఇ రాజ్‌కుమార్, డిఇ చందన, ప్రాజెక్ట్ అధికారి రమాదేవి, బిఆర్‌ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బజారు జగన్‌గౌడ్, కొండలరెడ్డి, వి.బి.నరసింహా, కె.జగన్, అబ్బూబాయ్, అశోక్‌చారి, రామానుజం, పండ్ల కిషన్‌గౌడ్, మహేందర్, రవీందర్‌గౌడ్, రమేష్‌గౌడ్, మహిళా నాయకులు సుభద్రత, సరిత, సైహనాజ్, అండాలు, పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.

మేయర్‌ను అడ్డుకున్న ఎమ్మెల్యే వర్గీయులు : చిలుకానగర్‌లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు వచ్చిన మేయర్ విజయలక్ష్మిని ఎమ్మెల్యే వర్గీయులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి లేకుండా అభివృద్ధి పనులు ఎలా ప్రారంభిస్తారంటూ బిఆర్‌ఎస్‌నేతలు పల్లె నర్సింగ్‌రావు, కొంపల్లి రవీందర్, కొంపల్లి రాజు, ఈరెల్లి రవీందర్‌రెడ్డి తదితరులు మేయర్‌ను అడ్డుకున్నారు. మేయర్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆమె వారిపై ఫైర్ అయ్యారు. గత శనివారం పనులు ప్రారంభిం చేందుకు నిర్ణయించామని, ఎమ్మెల్యే ఆదేశాలమేరకే మంగళవారం పనులు శంకుస్థాపన చేపట్టినట్లు తెలిపారు. జోనల్ కమిషనర్ ఆహ్వానం మేరకు తాను వచ్చానని, ఎమ్మెల్యే రాకపోతే నేను ఏమి చేయాలంటే తిరిగి సమాదానం చెప్పారు. ఎవరికి ఆహ్వానించాలనే విషయాన్ని అధికారులు చూసుకుంటారని మేయర్ పేర్కొన్నారు. కాగా ఎమ్మెల్యేను కూడా తాము ఆహ్వానించామని, ఆయన రాలేదని డిసి అరుణకుమారి పేర్కొన్నారు.

దోమల నివారణకు శాశ్వత పరిష్కారానికి కృషి : శాంతిశేఖర్

పైపులైన్ పనులను పరిశీలిస్తున్న శాంతిశేఖర్ తదితరులు

నాచారం, డిసెంబర్ 20 ప్రభాతవార్త : నాచారం డివిజన్‌లో నెలకొన్న దోమల సమస్యను శాస్వతంగా పరిష్కరించేందుకు అన్ని విదాలుగా కృషి చేస్తున్నామని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. పటేల్‌కుంట చెరువు వద్ద కొనసాగుతున్న పైపులైన్ పనులను ఆమె అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ స్థానికంగా ఉండే పటేల్‌కుంట చెరువులో చెత్తాచెదారం, మురుగు నీరు, గుర్రపుడెక్కల కారణంగా దోమల సమస్య తలెత్తుతుందని అందుకోసం చెరువులోకి వచ్చే మురుగు నీటిని రూ. 80 లక్షల వ్యయంతో భారి పైపులైన్ ద్వార చెరువు బయటకు పంపించే పనులు చేపడుతున్నామన్నారు. చెరువు మీద ఉన్న 2.5 ఎంఎల్‌డి సామర్థ్యం గల ఎస్టీపీ ద్వార శుద్ధి అయిన నీటిని, వర్షపు నీటిని మాత్రమే చెరువులోకి చేరే విధంగా పనులను చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, దాసరి కర్ణ, శ్రీరాం సత్యనారాయణ,రాంచందర్, వాసు, విష్ణు, లడ్డు, శంకర్, అనిల్, హరిప్రసాద్, శివ, తిరుమల్, నర్సింగ్‌రావు, శివ యాదవ్, మల్లేష్, బాలరాజు, కృష్ణ, శివ, దత్తు, సూరి తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవం



ప్రమాణ స్వీకారం చేసిన గ్రంథాలయ నూతన పాలకవర్గం

సరూర్‌నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం జరిగింది. బడంగ్‌పేట్ దావూద్‌ఖాన్ గూడలోని సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్‌గా సత్తు వెంకట రమణారెడ్డి, డైరెక్టర్లుగా పంతంగి మాధవి వెంకటేశ్వరరావు, కమటం రాధమ్మ, డిద్యాల జయమ్మలు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్, సభ్యులు మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. తమ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బడంగ్‌పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కార్పొరేటర్ సూర్జగంటి అర్జున్, మాజీ ఎంపిటిసి పెద్దబావి ఆనంద్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలి : కార్పొరేటర్ రాగుల

సంక్షేమ సంఘం నాయకులతో కార్పొరేటర్ రాగుల తదితరులు

వనస్థలిపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త : నిత్యం కాలనీలలో చెత్తను తరలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకేటశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘంప్రతినిధులు రేణిగుంట జగదీష్‌కుమార్‌గుప్త, కొలిశెట్టి సంజయ్‌కుమార్, శానిటేషన్ సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు కాలనీలలో చెత్త కుప్పలను ఎప్పటికప్పుడూ తరలిస్తూ, రోడ్డలను శుభ్రంగా ఊడ్చి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కాలనీ వాసులనుండి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ వెంకటేశం, శ్రీరాములు, జగన్, నాయకులు కాటం క్రాంతిగౌడ్, వెంకటేశం, రఘుపతిరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

లూర్డుమాత చర్చిలో క్రిస్మస్ కానుకలు అందజేత : బేతి

క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బేతి తదితరులు

ఉప్పల్, డిసెంబరు 20 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్‌లో లూర్డుమాత చర్చిలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలకు సముచిత గౌరవం ఇవ్వాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో క్రైస్తవులకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. క్రైస్తవులకు ప్రత్యేకంగా స్థలం కేటాయించి రూ.పది కోట్లు నిధులు విడుదల చేశారని గుర్తు చేశారు. ఈసందర్భంగా పలువురికి క్రిస్మస్ కానుకలు అందజేశారు. కార్యక్రమంలో లూర్డుమాత పాదర్ జోసెప్, ఫ్రాన్సిస్, ప్రవీణ్, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గరిక సుధాకర్, రవీందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వేముల సంతోష్‌రెడ్డి, మస్క సుధాకర్, చిన్నారావు, రత్నాకర్‌రెడ్డి, వంశీ, రాజు యాదవ్, వెంకటేశ్వరరెడ్డి, జీనత్‌బేగం పాల్గొన్నారు.

ప్రధాన కూడళ్లలో హైమాస్ట్ వీధిదీపాలు : కార్పొరేటర్ శ్రీవాణి

రామంతాపూర్‌లో ప్రధాన కూడళ్లలో వీధిదీపాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

రామంతాపూర్, డిసెంబరు 20 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్‌లోని అన్ని ప్రధాన కూడళ్లలో హైమాస్ట్ వీధిదీపాలు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ సూచించారు. ఈ మేరకు మంగళవారం జిహెచ్‌ఎంసి ఎలక్ట్రికల్ డిఇ రవీందర్, ఎఇ ప్రసాద్‌లను కలిసి డివిజన్‌లో వీధి దీపాలు, హైమాస్ట్‌దీపాల ఏర్పాటుపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్‌లోని ప్రధాన కూడళ్లలో ప్రజలకు ఇబ్బంది లేకుండా రాత్రి వేళ ప్రత్యేకంగా వీధిదీపాలు ఏర్పాటు చేయిస్తున్నామని, రాత్రి సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. డివిజన్‌కు కొత్తగా హైమాస్ట్ వీధిదీపాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎలక్ట్రికల్ సిబ్బంది నిరంతరం కాలనీలలో పర్యటించి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఎలక్ట్రికల్ విభాగం సిబ్బంది కృష్ణ, బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, బుర్ర రాజేశ్వర్, ఒబిసి మోర్చ నేత అల్లాడి నిరంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి తరలివెళ్లిన సిపిఐ నాయకులు

తుర్కయాంజాల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త : అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇల్లు, 60 గజాల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమానికి తరలివెళ్ళిన సిపిఐ మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు సిపిఐ జెండా ఊపి ప్రారంభిస్తున్న సిపిఐ జిల్లా కమిటీ సబ్యులు పి.శివకుమార్ ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో నేటికీ అనేక మంది పేదలు నివసించడానికి కూడా ఇల్లు లేదన్నారు. డబుల్ బెడ్ రూంలు ఇస్తామని చెప్పిన కెసిఆర్ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. పేదలందరికీ ఇల్లు, 60 గజాల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చేస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యునిస్ట్ పార్టీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ సహాయ కార్యదర్శి భారత్ బాబు, సిపిఐ నాయకులు సంరెడ్డి శేఖర్‌రెడ్డి, సుందరమ్మ, భాస్కర్, బ్రహ్మయ్య, దీప్లనాయక్, కొట్య, హనుమంత్, సిద్దేశ్వర వర్ధన్, ఎలుక నర్సింహ, జనార్ధన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి రూ.1.46కోట్లు కేటాయింపు: మంత్రి

ప్రభుత్వ కళాశాలను సందర్శించిన మంత్రి సబితారెడ్డి

ఎల్.బి.నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: విద్యార్థులు అందరూ నా బిడ్డలే అని వారికీ అన్ని వసతులు కల్పించే బాధ్యత తమకు ఉందని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం సరూర్‌నగర్ ప్రబుత్వ జూనియర్ కళాశాలను మంత్రి సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకుని సమస్యలపై కళాశాల విద్యార్థులతో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మౌలిక వసతుల కోసం అక్టోబర్ నెలలోనే కోటి 46లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, సాంకేతిక కారణాలతో పనులలో ఆలస్యం జరిగిందన్నారు. 2 రోజుల్లో బయోటాయిలెట్స్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అదనపు గదులు, ప్రహరీ గోడ నిర్మాణ పనులు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపకమీషనర్ కృష్ణయ్య, తహసీల్దార్ జయశ్రీ, దయాకర్‌రెడ్డి, రాఘవేంద్రగుప్తా పాల్గొన్నారు.

మాణికేశ్వరీనగర్ బస్తీలో సెల్‌టవర్‌ను తొలగించాలని డిప్యూటీ మేయర్‌కు వినతి



డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బస్తీవాసులు

తార్నాక, డిసెంబర్ 20 ప్రభాతవార్త : తార్నాక డివిజన్ పరిధిలోని మాణికేశ్వరీనగర్ బస్తీలో జనవాసాల మధ్య ఏర్పాటు చేసి సెల్ టవర్‌ను వెంటనే తొలగించాలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు శోభన్‌రెడ్డికి మంగళవారం బస్తీవాసులు వినతిపత్రాన్ని అందజేశారు. సెల్‌టవర్‌వల్ల తాము ఇబ్బందులకు గురవుతున్నామని రేడియేషన్ ప్రభావం కారణంగా ప్రజలు తీవ్ర అనారోగ్యంతో సమస్యలు ఎదుర్కొంటున్నారని వారికి ఫిర్యాదులో పేర్కొన్నారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందించారని చెప్పారు. కార్యక్రమంలో బస్తీవాసులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను వెంటనే చేపట్టాలి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న భాగ్యలక్ష్మి

మలక్‌పేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త : మూసారాంబాగ్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే చేపట్టాలని డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని కృష్ణతులసినగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా, నాణ్యత ప్రమాణాలతో పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, నాయకులు గౌర దేవేందర్, యాదగిరి సురేందర్, రంజిత్, సదానంద్, పవి, సంతోష్, దినేష్ పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ నిర్మాణం వద్దు : పివిటి

మంత్రికి పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న పివిటి నాయకులు

ఎల్.బి.నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త : ప్రధాన వ్యాపార సముదాయంవద్ద ఫుట్‌పాత్ నిర్మాణం చేపట్టడం వల్ల తాము నష్టపోతామని పద్మవంశీ టెక్స్‌టైల్స్(పివిటి) నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. కొత్తపేటలోని పివిటి మార్కెట్ ముందు ఫుట్‌పాత్ నిర్మాణం పనులను చేపట్టవద్దని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితఇంద్రారెడ్డికి మంగళవారం పద్మవంశీ హ్యాండ్లూమ్స్ వర్తక వ్యాపారులు వినతి పత్రాన్ని అందజేశారు. కొత్తపేటనుండి దిల్‌సుక్‌నగర్ వెళ్లే రహదారిలో ఫుట్‌పాత్ నిర్మాణ పనులవల్ల తమకు నష్టం జరుగుతుందని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వ్యాపారాలు దెబ్బతింటాయని ఇది తక్షణమే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మవంశీ హ్యాండ్లూమ్స్ వర్తక వ్యాపార సంఘం సబ్యులు కైరంకొండ ధనంజయ్, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న శ్రీపాల్‌రెడ్డి

సైదాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన బిజెపి నాయకులు రాజగోపాల్‌రెడ్డి దిష్టి బొమ్మను చంపాపేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డిఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డి నోరు అదుపులో ఉంచుకోవాలని, మరోసారి ఇలాంటి చౌక బారురాజకీయాలు చేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. కేవలం వేల కోట్ల కాంట్రాక్టులకోసం బిజెపిలో చేరిన రాజగోపాల్‌రెడ్డికి ఇప్పటికే మునుగోడు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, సారయ్య, యాదగిరి, కిరణ్, సునీల్, మనోజ్, శివ, రఘు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నాదర్‌గుల్ ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన మేయర్ పారిజాత

పాఠశాలలో బియ్యాన్ని పరిశీలిస్తున్న మేయర్ పారిజాత

సరూర్‌నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అదే విధంగా తరగతి గదులను, మరుగుదొడ్లను కూడా పరిశీలించారు. ఈ మేరకు ఆమె అక్కడి ఉపాధ్యాయులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, గూడెపు ఇంద్రసేన, ఎఇఇ రాంప్రసాద్‌రెడ్డి, నాయకులు పెద్దబావి వెంకట్‌రెడ్డి, సుభాన్ యాదవ్, వరుణ్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడి పూజ

పడి పూజకు హాజరైన అందెల శ్రీరాములు యాదవ్

సరూర్‌నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ రాజీవ్ గృహకల్ప సమీపంలోని మారుతీనగర్‌లో మంగళవారం అయ్యప్ప స్వామి పడి పూజ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హాజరైన రాష్ట్ర బిజెపికార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

స్వతంత్ర ఉద్యమంలో కవుల పాత్ర కీలకం : ఎమ్మెల్యే ఈటల

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఈటెల రాజేందర్

ఎల్.బి.నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త : స్వాతంత్ర్యోద్యమం ముందడుగులో కవులు కళాకారుల పాత్ర అత్యంత కీలకమని బిజెపి జాతీయ నాయకుడు, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ చిత్రాలేఅవుట్‌లో ఆకృతి ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ తెలుగుశాఖ పూర్వ అధ్యక్షులు, డీన్ ఆచార్య ఎస్వి రామారావు రచించిన స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు రచయితలు పుస్తకాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఈటెల రాజేందర్ ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని బిజేపి నాయకుడు పేరాల శేఖర్‌రావుకు అంకితమిచ్చారు. ఎన్‌సిఆర్‌టి సబ్యులు మురళీమనోహర్ పుస్తక సమీక్ష నిర్వహించారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, చిత్రా లే అవుట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.అంజిరెడ్డి, ఎస్ ఆర్‌ఆర్ ట్రస్టు అధ్యక్షుడు ఎస్.రాంచందర్‌రావు పాల్గొన్నారు.

రామంతాపూర్ రెడ్డి సంఘం క్యాలెండర్ అవిష్కరణ

రామంతాపూర్, డిసెంబరు 20 ప్రభాతవార్త : రామంతాపూర్ రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను మంగళవారం రెడ్డి సంఘం భవనంలో అవిష్కరించారు. రామంతాపూర్ రెడ్డి సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ తడిసిన సురేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సలహా సంఘం ఛైర్మన్ కాటేపల్లి అంజిరెడ్డి, సలహాసభ్యులు పసుల ప్రభాకర్‌రెడ్డి అవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు ధర్మ మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి అర్జున్ ఇంద్రసేనారెడ్డి, కోశాధికారి రావి నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు వనంపల్లి గోపాల్‌రెడ్డి, రెడ్డి జాగృతి జాతీయ అధ్యక్షులు కాంతాల నారాయణరెడ్డి పలువురు కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రామంతాపూర్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంఘం క్యాలెండర్ రూపొందించి అవిష్కరిస్తున్నామని, ప్రతి ఒక్క రెడ్డి సంఘం సభ్యులకు వీటిని అందజేస్తున్నామని తెలిపారు. అంతకుముందు అమెరికాలో మృతి చెందిన మా అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గుణుకుల శ్రీనివాస్‌రెడ్డికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

ప్రభుత్వానికి చేతకాకపోతే సొంత నిధులతో మరుగుదొడ్ల నిర్మాణం : శ్రీవాణి

ఎల్.బి.నగర్, డిసెంబర్ 20 ప్రభాతవార్త : ప్రబుత్వ కళాశాలలో తిష్టవేసిన సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా ప్రబుత్వం పూర్తిగా విఫలమైందని విద్యార్థుల సమస్యను పరిష్కరించడంలో ఎందుకు చర్యలు చేపట్టడం లేదని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ ప్రశ్నించారు. సరూర్‌నగర్ ప్రబుత్వ కళాశాలలో మౌలిక వసతులు, ముఖ్యంగా మరుగుదొడ్లు లేకపోవడంతో బాలికలు మంచినీళ్లు తాగకుండా మూత్ర విసర్జనకు కూడా వెళ్లలేని దుర్భర పరిస్థితి నెలకొందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రబుత్వ కళాశాలలో వెంటనే మరుగుదొడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చేతకాకపోతే తానే సొంత నిధులతో బాలికల కోసం నిర్మిస్తామని తెలిపారు.

పాత రామంతాపూర్‌లో సిసి రోడ్డు పనులు : శ్రీవాణి

రామంతాపూర్, డిసెంబరు 20 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్ పరిధిలో చేపడుతున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ బండారు శ్రీవాణి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పలు చోట్ల యుజిడి లైన్లు, రోడ్లు, వరద నీరు నిలిచే ప్రాంతాలు గుర్తించి కొత్తగా పనులు చేపడుతున్నామన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని ప్రాంతాల్లో సిసి రోడ్లు వేయిస్తున్నామన్నారు. డివిజన్‌లో పురాతన డ్రైనేజీ వ్యవస్థ కారణంగా ఇబ్బందులు వస్తున్నాయని, కొత్త రోడ్లు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ శ్వేత, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే తమ ధ్యేయం : ఎమ్మెల్యే బలాల

సిసి కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త : మలక్‌పేట నియోజకవర్గ అభివృద్ధే తమ ధ్యేయమని ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. ఓల్డ్ మలక్‌పేట డివిజన్‌లోని పద్మానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాలతో అంగన్‌వాడి కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం డివిజన్‌లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలు, బస్తీలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎంఐఎం నాయకుడు సైఫుద్దీన్ షఫీ,అన్వర్‌పాషా, ఎసిపి దేవేందర్, చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన శత ఛండీ యాగ మహోత్సవం